ఎడిటర్ : దర్శం వారరాజా

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్, ఆదివారం 14 డిసెంబర్ 2025సంపుటి 100 సంచిక :9 పేజీలు 8వెల/5 రూ

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna

## ట్రంప్‌నకు ఆ అధికారం లేదు !

**హెచ్-1బి వీసా ఫీజును సవాలు చేసిన 20 రాష్ట్రాలు**




వాషింగ్టన్ : అత్యంత నైపుణ్యాలు కలిగిన విదేశీ వర్కర్లకు కొత్తగా హెచ్-1బి వీసాలు కావాలంటే లక్ష డాలర్లు చెల్లించాలని అధ్యక్షుడు ట్రంప్ తీసుకువచ్చిన విధానాన్ని నిషేధించాలని కోరుతూ కాలిఫోర్నియా, మరో 19 రాష్ట్రాలు కసు దాఖలు చేశాయి. బోస్టన్‌లోని ఫెడ రల్ కోర్టులో దాఖలైన కేసు మూడవది. కాలిఫోర్నియాతో పాటు న్యూయార్క్, మసాచు సెట్స్, ఇల్లినాయిస్, న్యూజెర్సీ, వాషింగ్టన్

వివరాలు2లో..



## ఉన్నత విద్యపై ఒకే నియంత్రణ వ్యవస్థ

**యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్సీటీఈ స్థానంలో ఒకే విభాగం**

**'వికసిత్ భారత్ శిక్షా అధిక్షన్'**

**బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం**

న్యూఢిల్లీ, డిసెంబర్,18 తరంగాలు: దేశంలో ఉన్నత విద్యపై నియంత్రణ వ్యవస్థలైన విశ్వవిద్యాలయ నిధుల సంఘం(యూజీసీ), అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీ ఈ), జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్సీటీఈ) స్థానంలో ఒకే నియంత్రణ వ్యవ స్థ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆ వ్యవస్థలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చేందుకు ఇప్పటికే ప్రతిపాదించిన హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(హెచ్ఈసీఐ) బిల్లుకు తాజాగా కేబినెట్ ఆమోద ముద్ర వేసిందిబిల్లుకు 'వికసిత్

వివరాలు2లో..

# మెస్సీ.. మెస్సీ!

**ఉర్రూతలూగిన ఉప్పల్ స్టేడియం**

**సాకర్ దిగ్గజం హైదరాబాద్ టూర్ సక్సెస్**

**పకడ్బందీ ఏర్పాట్లతో విజయవంతం-మెస్సీని చూసి కేరింతలు కొట్టిన ఫ్యాన్స్**

**ఆద్యంతం స్పెషల్ ఎట్రాక్షన్‌గా సీఎం రేవంత్-హాజరైన సినీ, రాజకీయ ప్రముఖులు**





హైదరాబాద్, డిసెంబర్,18 తరంగాలు: సాకర్ దిగ్గజం లియోనెల్ మెస్సీ హైదరాబాద్ టూర్ సూపర్ సక్సెస్ అయింది. కోల్‌కతా ఘటన తప్పిదాలు ఇక్కడ జరగకుండా పోలీసులు పూర్తి జాగ్రత్తలు తీసుకోవడంతో మెస్సీని దగ్గర నుంచి వీక్షించాలన్న ఫ్యాన్స్ కల నెరవేరింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో సీఎం రేవంత్ స్వాగతం పలికిన తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో కలిసి మెస్సీ బృందం ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లిందిఅక్కడ రూ.10 లక్షలతో పాసులు కొనుగోలు చేసిన అభిమానులతో మీట్ అండ్ గ్రీట్‌లో పాల్గొన్న మెస్సీ ప్యాలెస్ అందానికి ముగ్ధుడయ్యాడు. ఈ సందర్భంగా ప్యాలెస్ గురించి రాహుల్ గాంధీని, నిర్వాహకులు ఆసక్తిగా వివరాలు అడిగి తెలుసుకున్నాడు. మరోవైపు మెస్సీ స్టేడియానికి రాకముందు అక్కడ నిర్వహించిన కార్యక్రమాలు అభిమానులను విశేషంగా అలరించాయిసింగర్స్ రాహుల్ సిప్లిగంజ్, మంగ్లీ తమ ఆటపాటలతో ప్రేక్షకులను

వివరాలు2లో..

## పల్లె పోరు

# నేడు రెండో విడత




- 4,333 గ్రామాలు, 38,337 వార్డులకు ఎన్నికలు
- వీటిలో 415 గ్రామాలు, 8,307 వార్డులు ఏకగ్రీవం
- మొదటి విడతలో 4,230 గ్రామాలు, 27,628 వార్డులకు ఎన్నికలు పూర్తి
- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్
- 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 13 (విజయక్రాంతి): ఒకవైపు ఏకగ్రీవాలు.. మరోవైపు చెదురుమదురు సంఘటనలతో గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలు ముగియగా.. రెండో విడత ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రెండో విడతలో రాష్ట్రంలోని 4,333 గ్రామాలు, 38,337 వార్డులకు గాను 415 గ్రామాలు, 8,307 వార్డులు ఏకగ్రీవమైనాయి. దీంతో 3,911 గ్రామాలు, 29,917 వార్డులకు ఆదివారం ఎన్నికలు జరగనున్నాయి.ఈ రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 57,22,665 మంది ఓటర్లు తమ ఓటు హక్కును నియోగించుకోనున్నారు. వీరిలో పురుషులు 27,96,006 మంది, మహిళలు 29,26,306 మంది, ఇతరులు 153 మంది. 38,337 పోలింగ్ స్టేషన్లను రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది.మొదటి విడతలో 4,230 సర్పంచి, 27,628 వార్డులకు ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎన్నికల అధికారులు, పోలింగ్ సిబ్బంది గ్రామాలకు వెళ్లారు. కాగా పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత 2 గంటల నుంచి కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఉప సర్పంచి

వివరాలు2లో..

## ఆదేశాలు ఎవరివి..

# ఏ కిట్లు వాడారు?

**ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుపై సిట్ ప్రశ్నల వర్షం**

**ఫోన్ ట్యాపింగ్ కేసులో రెండో రోజు విచారణ**

**హార్డ్ డిస్కుల ధ్వంసం, రివ్యూ కమిటీ అనుమతులపైనే ఆరా!**

**నా పర్సనల్ డేటా మాత్రమే తీసేశా: మాజీ చీఫ్ సమాధానం**


2లో..



## నల్లమల సాగర్‌కు

# అనుమతులు వద్దు





2లో..

**పోలవరం పేరు మార్చి నల్లమలను తెరపైకి తెచ్చిన ఏపీ ప్రభుత్వం**

**ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచేందుకు కర్ణాటక యత్నం**

**భూ సేకరణకు రూ. 70 వేల కోట్ల నిధులు కేటాయించింది**

**కేంద్రానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ**

# గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా విభాగాల్లోనూ సంస్కరణలు



**ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో చర్చిస్తున్న పవన్ కల్యాణ్**

అమరావతి: పంచాయతీరాజ్‌శాఖ తరహాలో గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగాల్లోనూ సంస్కరణలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నిర్ణయించారు. క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పరిపాలన ప్రక్రియలో సంస్కరణలు అవసరమని ఆయన అన్నారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్‌శాఖ, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగాల అధికారులు, ఇంజినీర్లతో ఉప ముఖ్యమంత్రి శుక్రవారం సమావేశమయ్యారు. రెండు విభాగాల్లో ఉద్యోగుల ప్యాట్రన్, క్షేత్ర స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఉన్న హోదాలు తదితర అంశాలపై ఆయన చర్చించారు'గ్రామీణాభివృద్ధి విభాగం ద్వారా అభివృద్ధి, మౌలిక

వివరాలు2లో..

## నేను ఈ స్థాయిలో ఉండటానికి వాళ్లే కారణం: మంత్రి లోకేశ్



2లో..

# ఉన్నత విద్యపై ఒకే నియంత్రణ వ్యవస్థ

మొదటి పేజీ తరువాయి

భారత్ శిక్షా అధిక్షన్' అని నామకరణం చేసింది. వైద్య, న్యాయ విద్యను మినహాయిం చి, మిగిలిన అన్ని ఉన్నత విద్యా రంగాలు కొత్త వ్యవస్థ పరిధిలోకి రానున్నాయి. ఈ వ్యవస్థకు మూడు ప్రధాన బాధ్యతలు ఉం టాయి. అవి క్రమబద్ధీకరణ, అక్రెడిటేషన్, ప్రమాణాలు నిర్దేశించడం. విద్యా సంస్థలకు నిధులు కేటాయించే అధికారం మాత్రం ఉండదని ఈ వ్యవస్థకు ఉండదని తెలుస్తున్నది. కేంద్ర ప్రభుత్వమే విద్యాసంస్థలకు నిధులు విడుదల చేస్తుందని సమాచారం.

## గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా విభాగాల్లోనూ సంస్కరణలు

మొదటి పేజీ తరువాయి

సదుపాయాల కల్పన పనులు వేగవంతం కావాలి. అభివృద్ధిపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచే విధంగా మార్పులు, చేర్పులు చేయాలి. స్వచ్ఛ రథం, మ్యాజిక్ డ్రైన్ వంటి కొత్త ఆలోచనలతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి. ఉద్యోగులకు ప్రోత్సాహకరమైన భరోసా కల్పించే పరిస్థితి తీసుకురావాలి. ప్రజలకు మెరుగైన రోడ్లు, స్వచ్ఛమైన నీరు అందించాలి. జలజీవన్ మిషన్ పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా సాంకేతిక పరంగా శాఖలో మార్పులు అవసరం. ఇప్పటికే ఉన్న నీటి సరఫరా పథకాల అమలు సమర్థంగా సాగాలి. నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలు సక్రమంగా చేపట్టాలి' అని పవన్‌కల్యాణ్ ఆదేశించారు.సంస్కరణలపై నివేదికలివ్వం'ఉపాధి హామీ పథకంతో శ్రామికులతోపాటు ప్రజల్లో సానుకూలత పెంచే బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉంది. గ్రామ సభల్లో తీర్మానాల మేరకు చేస్తున్న పనులపై ఎప్పటికప్పుడు సమీక్షలు చేపట్టాలి. చేపట్టే సంస్కరణలు అంతిమంగా ప్రజలకు మేలు కలిగేలా ఉండాలి. గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగాల్లో చేపట్టాల్సిన సంస్కరణలు, ఉత్తమ విధానాలపై నివేదిక ఇవ్వాలి' అని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ కృష్ణ తేజ, మంత్రి ఓఎస్డీ వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్‌నకు ఆ అధికారం లేదు !

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రాలు ఈ విధానాన్ని సవాలు చేశాయి. ప్రస్తుతం ఈ వీసా కోసం యజమానులు 2వేల నుండి 5వేల డాలర్ల వరకు చెల్లిస్తున్నారు. ఫీజును విధించడానికి ట్రంప్‌నకు అధికారం లేదని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ రాబ్ బాంటా కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. వీసాకు అయ్యే అవసరమైన ఖర్చు కోసమే ఫీజు వసూలు చేయడానికి ఇమ్మిగ్రేషన్ అధికారులకు అనుమతి వుందని, అలా కాకుండా ఇంత పెద్ద మొత్తంలో ఫీజు వసూలు చేయడం ఫెడరల్ చట్టాన్ని ఉల్లంఘిస్తుందని పేర్కొంది. కాగా కొత్త ఫీజు చట్టబద్ధమైన ప్రక్రియ అని వైట్‌హౌస్ పేర్కొంది.

## భారత్, చైనా సంబంధాల్లో సానుకూల పురోగతి

బీజింగ్ : చైనా, భారత్ సంబంధాల్లో సానుకూల పురోగతి నెలకొందని ఉభయ పక్షాలు పేర్కొన్నాయి. ఇరు దేశాల విదేశాంగ శాఖల సీనియర్ అధికారులు బీజింగ్‌లో తాజాగా చర్చలు జరిపారు. ఆగస్టు మాసంలో ప్రధాని మోడీ, చైనా నేత జిన్‌పింగ్‌లు సమావేశమైన నేపథ్యంలో ఈ చర్చలు చోటు చేసుకున్నాయి. వారి సమావేశంలో కుదిరిన కీలకమైన ఉమ్మడి అవగాహనలను పూర్తి స్థాయిలో అమలుపరచడానికి ఇరు పక్షాలు నిబద్ధతను ప్రకటించాయి. ఘోష్, చైనా విదేశాంగ శాఖలో ఆసియా వ్యవహారాల విభాగ డైరెక్టర్ జనరల్ లియూ జిన్‌సంగ్‌లు గురువారం చర్చలు జరిపారని చైనా విదేశాంగ శాఖ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంది. ఈ చర్చలు నిర్మాణాత్మకమైనవి, ముందుచూపుతో కూడినవని భారత విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది. రాబోయే సంవత్సరంలో ఉభయ పక్షాల మధ్య జరగాల్సిన కార్యకలాపాలు, పరస్పర మార్పిడులపై కూడా చర్చించారని తెలిపింది.

# మెస్సీ.. మెస్సీ!

మొదటి పేజీ తరువాయి

ఉర్రూతలూగించారు. ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ సాంగ్ నాటు నాటు పాటతో స్టేడియం దద్దరిల్లిపోయింది. అలాగే మెస్సీకి ట్రిబ్యూట్‌గా నిర్వహించిన లేజర్ షో ఈవెంట్‌కే స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. ఇదిలా ఉంటే ఉప్పల్ స్టేడియానికి వెళ్లిన మెస్సీ, అతని సహచరులు సీఎం రేవంత్‌రెడ్డి టీమ్‌తో కలిసి అభిమానులను ఉత్సాహపరిచారుఫ్రెండ్లీ మ్యాచ్‌ను ఉత్సాహంగా తిలకించిన మెస్సీ ఇరు జట్ల ఆటగాళ్లను ప్రోత్సహిస్తూ వారిలో జోష్ నింపారు. కాసేపు ఫుట్‌బాల్ ఆడుతూ , ప్రేక్షకులకు అభివాదం చేస్తూ, వారిపైకి ఫుట్‌బాల్స్ కిక్ చేస్తూ సందడి చేశారు. ముఖ్యంగా సీఎం రేవంత్ గోల్స్ కొట్టినప్పుడు మెస్సీ ఉత్సాహంగా ఆయనను అభినందించడం హైలెట్‌గా నిలిచింది. ఫుట్‌బాల్ క్లినిక్స్‌లో చిన్నారులకు టిప్స్ ఇచ్చిన మెస్సీ ఇరు జట్లతోనూ ఫొటోలు దిగారు. 3 వేల మందికి పైగా పోలీసులు, నిర్వాహకులు, ఇతర సిబ్బందితో కలిసి ఈవెంట్‌ను విజయవంతం చేశారు. స్టేడియానికి 28 వేల మంది అభిమానులు తరలివచ్చారు. షహర్ మే షహన్ షెహైదరాబాద్‌లో మెస్సీ టూర్ సూపర్ సక్సెస్ ఫ్యాన్స్‌కు కిక్ ఇచ్చిన సాకర్ స్టార్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా ఫ్రెండ్లీ మ్యా మెస్సీ టీంపై రేవంత్ టీందే గెలుప అలరించిన మ్యూజికల్ కన్సర్ట్, లేజర్ మెస్సీ... మెస్సీ...మెస్సీ... హైదరాబాద్‌లో శనివారం అంతటా వినిపించిన ఒకే ఒక మాట.. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో దిగినప్పటి నుంచి ఉప్పల్ స్టేడియంలో ఈవెంట్ ముగిసేవరకూ మెస్సీ నామస్మరణతో అభిమానులు ఊగిపోయారు. కోల్‌కతా ఘటనతో కాస్త టెన్షన్ కనిపిం చినా హైదరాబాద్ ఆర్గనైజర్లు మాత్రం పకడ్బందీ ఏర్పాట్లతో ఈవెంట్‌ను సక్సెస్ చేశారు. కోల్‌కతాలో మెస్సీని చూసే అవకాశం అభిమానులకు సరిగ్గా దక్కలేదుదీంతో అక్కడి తప్పిదాలు ఇక్కడ జరగ కుండా స్టేడియంలో ఉన్నంతసేపు మెస్సీ అభిమానులకు అభివాదం చేస్తూ వారిని అలరించాడు. అటు సీఎం రేవంత్‌రెడ్డి సాకర్ డ్రెస్‌లో గ్రౌండ్‌లోకి దిగి గోల్స్ కొడితే.. మెస్సీ చప్పట్లతో ప్రత్యేకంగా ఎంకరేజ్ చేయడం హైలెట్‌గా నిలిచింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మెస్సీ పర్యటన ఆద్యంతం హైదరాబాద్‌లోనే గడిపారు. మొత్తం మీద ప్రపంచ సాకర్‌లో సూపర్ స్టార్ లియోనెల్ మెస్సీ హైదరాబాద్‌కు వచ్చి ఇక్కడి ఫుట్‌బాల్ ఫ్యాన్స్‌కు లైఫ్‌టైమ్ మెమరీస్‌ను అందించాడు.

ఎయిర్‌పోర్టులో ఘనస్వాగత

గోట్ టూర్‌లో భాగంగా మూడురోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన అర్జెంటీనా సూపర్ స్టార్ లియోనెల్ మెస్సీ కోల్‌కతాలో ఈవెంట్ అసంపూర్తిగా ముగియడంతో నేరుగా హైదరాబాద్‌కు వచ్చాడు. ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన మెస్సీ బృందానికి సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా స్వాగతం పలికారు. అంతకుముందే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అక్కడకు చేరుకోగా.. మెస్సీ వచ్చిన తర్వాత వీరంతా నేరుగా ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్ళారు. కోల్‌కతా ఘటన నేపథ్యంలో ఎయిర్‌పోర్టు దగ్గర భారీగా భద్రతను పెంచారు. అభిమానులు చాలా మంది శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చి మెస్సీకి కేరింతలతో వెల్‌కమ్ చెప్పారు. భద్రతా ఏర్పాట్ల దృష్ట్యా వీరందరినీ చాలా దూరంలోనే ఆపేశారుఫలక్‌నుమా ప్యాలెస్‌లో మీట్ అండ్ గ్రీట్ఎయిర్‌పోర్టు నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లిన మెస్సీ అక్కడ ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. రూ.10 లక్షలతో ప్రత్యేకంగా పాసులు కొనుగోలు చేసిన అభిమానులతో ఫోటోలు దిగి, ఆటోగ్రాఫ్ చేసిన జెర్సీలను బహుమతిగా అందించాడు. ఈ సందర్భంగా అభిమానులతో ముచ్చటిస్తూ గడిపాడు. అటు ఫలక్‌నుమా ప్యాలె స్ అందాలకు మెస్సీ ఫిదా అయిపోయాడు. మెస్సీతో పాటు వచ్చిన అతని సహచరులు రోడ్రిగో డిపాల్, లూయిస్ సువారెజ్ సైతం ప్యాలెస్ అందాన్ని చూసి ప్రశంసలు కురిపించారుఈ టూర్ ఆర్గనైజర్ పార్వతిరెడ్డిని ప్యాలెస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీట్ అండ్ గ్రీట్ తర్వాత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డితో ముచ్చటించిన మెస్సీ ఫలక్‌నుమా ఆతిథ్యానికి ముగ్ధుడయ్యాడు. రాహుల్ గాంధీ తో కలిసి మెస్సీ బృందం ప్యాలెస్ మొత్తాన్ని వీక్షించింది. ప్యాలెస్ వివరాలను రాహుల్‌ను అడిగి తెలుసుకున్నామెస్సీ రాకతో దద్దరిల్లిన స్టేడియఫలక్‌నుమా ప్యాలెస్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ముందు స్టేడియానికి వచ్చారు. తర్వాత మెస్సీ బృందం 20 కార్ల భారీ కాన్వాయ్‌తో స్టేడియానికి చేరుకుంది. మెస్సీ వచ్చిన వీడియో స్టేడియంలోని లైవ్ స్క్రీన్‌పై చూపించడంతో ఫ్యాన్స్ కేరింతలతో దద్దరిల్లింది. కొద్దిసేపు వీఐపీ రూమ్‌లో ఉన్న మెస్సీ తర్వాత పెవిలియన్‌లో ఉండే గ్లాస్ రూమ్‌లో నిలబడి మ్యాచ్‌ను వీక్షించాడు. ఒకవైపు మ్యాచ్ జరుగుతుండగా మరోవైపు మెస్సీ రాకతో స్టేడియంలోని ప్రేక్షకుల సందడికి హద్దే లేకుండా పోయింది. సాకర్ డ్రెస్‌లో వచ్చీ రావడంతోనే మ్యాచ్ బరిలోకి దిగిన సీఎం రెండు గోల్స్ కొట్టి సింగరేణి టీమ్‌ను గెలింపించారమెస్సీ స్పీచచివర్లో మెస్సీ అభిమానులను ఉద్దేశించిన మాట్లాడారు. తెలుగు ప్రేక్షకులను కలవడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ అభిమానుల ఉత్సాహం తనకు సరికొత్త శక్తి నిచ్చిందంటూ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డికి మెస్సీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈవెంట్ ముగిసిన తర్వాత భారీ బం దోబస్తు మధ్య మెస్సీ బృందం తిరిగి ఫలక్‌నుమా ప్యాలెస్‌కు చేరుకుంది. శనివారం రాత్రికి అక్కడే బస చేయనున్న మెస్సీ బృందం ఆదివారం ముంబైకి వెళుతుంది.ఇక ప్రియాంక గాంధీ కుమారుడు, కుమార్తె, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి, అల్లు అర్జున్ కుమా రుడు, కుమార్తె, పలువురు సెలబ్రిటీలు ఈవెంట్‌కు హాజరయ్యారు.

గ్రౌండ్‌లోకి మెస్సీ ఎంట్రీ.. ఫ్యాన్స్‌కు ఫుల్ కిక్

ముందుగా నిర్ణయించినట్టు చివరి 5 నిమిషాల టైమ్‌లో మెస్సీ గ్రౌండ్‌లోకి వచ్చారు. మెస్సీని చూసిన ప్రేక్షకుల కేరింతలతో స్టేడియం దద్దరిల్లిపోయింది. మ్యాచ్‌లో పెనాల్టీ షూటౌట్‌ను దగ్గ రుండి చూసిన మెస్సీ ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెనాల్టీ కిక్‌ను గోల్‌గా మలిచినప్పుడు మెస్సీ ఉత్సాహంగా చప్పట్లతో అభినందించారు. అనంతరం రెండు టీమ్స్‌తో కలిసి ఫోటోలు దిగారు. తర్వాత స్టేడియం అంతా కలియతిరుగుతూ అభిమానులకు అభివాదం చేశారు.కోల్‌కతా టూర్‌లో జరిగిన తప్పిదాలు ఇక్క డ జరగకుండా నిర్వాహకులు పకడ్బందీ జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో మెస్సీని దగ్గర నుంచి చూడాలనుకున్న అభిమానుల కల నెరవేరింది. స్టేడియం అంతటా తిరుగుతూ కొన్ని చోట్ల మెస్సీ ఫుట్‌బాల్స్‌ను ప్రేక్షకుల పైకి కిక్ చేసారు ఆయన సహచ రుడు రోడ్రిగో డిపాల్ కూడా బాల్స్‌ను కిక్ చేశారు. వీరి కిక్ చేసిన బాల్స్ దొరికిన అభిమానుల ఆనందానికి అవధుల్లేవు. కొన్ని ఫుట్‌బాల్స్‌పై మెస్సీ ఆటోగ్రాఫ్స్ ఇచ్చారు.

# పబ్లిక్ డేటా ట్యాపింగ్ ఎలా చేశారు!

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 13 (విజయక్రాంతి): ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు బృందం దూకుడు పెంచింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఏ-1, ఎస్ఐబీ మాజీ చీఫ్ టి ప్రభాకర్‌రావును సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో శనివారం రెండో రోజు కూడా సుదీర్ఘంగా విచారించారు. శు క్రవారం మొదటి రోజు సుమారు ఆరున్నర గంటల పాటు విచారించిన అధికారులు.. రాత్రి ఆయనను స్టేషన్ లోనే ఉంచారు.శనివారం ఉదయం నుంచి మరోసారి ప్రశ్నల వర్షం కురిపించారు. సాధారణ పౌరులు, రాజకీయ నేతల డేటా ను ఎలా ట్యాప్ చేశారు? అసలు ట్యాపింగ్ చేయడానికి ఎవరి ఆదేశాలు పాటించారు? ట్యాపింగ్ కోసం ఎలాంటి పరికరాలు, సాఫ్ట్‌వేర్ కిట్లు ఉపయోగించారు? దీనికి రివ్యూ కమిటీ అనుమతి ఉందా? అనే కోణంలో అధికారులు ప్రశ్నించినట్టు సమాచారంసాక్ష్యాల ధ్వంసంపై.ఎన్నికల ఫలితాల రోజున ఎస్ఐబీ కార్యాలయంలో హార్డ్ డిస్కుల ధ్వంసం వెనుక ప్రభాకర్‌రావు పాత్రపై కూడా సిట్ ఆరా తీస్తోంది. అయితే, తన డివైజ్‌ల నుంచి కేవ లం తన వ్యక్తిగత సమాచారాన్ని మాత్ర మే తొలగించానని ప్రభాకర్‌రావు చెపుతున్నట్లు తెలిసింది. అయితే ప్రభాకర్‌రావు చెపుతున్నది నిజమా, ఆయనకు సంబంధించిన ఐదు ఐ-క్లౌడ్, ఐదు జీ-మెయిల్ ఖాతాలపై అధికారులు ఫోకస్ పెట్టారుఇప్పటికే 4 జీమెయిల్, 2 ఐ-క్లౌడ్ ఖాతాల పాస్‌వర్డులను గుర్తించారు. ఈ ఖాతాల్లో డిలీట్ అయిన లేదా కనిపించని డేటాను వెలికితీసేందుకు ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. అలాగే క్లౌడ్‌లో సింక్ అయిన డేటాను తిరిగి పొందేందుకు యాపిల్, గూగుల్ సంస్థల నుంచి సమాచారం సేకరిస్తున్నారు. ఈ టెక్నికల్ డేటా చేతికి వస్తే ప్రభాకర్ రావు చెప్పేదానిలో వాస్తవం ఎంతో తేలిపోనుంది. ఆయన నోరు విప్పితే ఈ కేసులో అసలు సూత్రధారులు ఎవరన్నది బయటపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

## నేను ఈ స్థాయిలో ఉండటానికి వాళ్లే కారణం: మంత్రి లోకేశ

అమరావతి: జీవితంలో విలువలు ఎంతో ముఖ్యమని.. వాటిని విద్యార్థులు ఆచరించాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఎర్రపాలెం గ్రామంలో ఉన్న డాన్ బాస్కో పాఠశాల స్వర్ణోత్సవాలకు ఆయన హాజరయ్యారు. పాఠశాలను స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగశాలను ప్రారంభించారు. డాన్ బాస్కో పాఠశాల వ్యవస్థాపక ఛైర్మన్

చిన్నప్ప విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. తాను ఈ స్థాయిలో ఉండటానికి ఉపాధ్యాయురాలు మంజుల, అధ్యాపకులు, మంత్రి నారాయణ, రాజిరెడ్డి కారణమన్నారు. విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నా తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను ఎప్పటికీ మరువకూడదని సూచించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఫాదర్లను సత్కరించారు.

## నల్లమల సాగర్‌కు అనుమతులు వద్దు

హైదరాబాద్, : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాతిపాదిస్తున్న నల్లమల సాగర్ ప్రాజెక్టు, ఆల్మట్టి డ్యామ్ కోసం కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న భూ సేకరణకు అనుమతులు నిరాకరించాలని కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావును రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. కృష్ణా, గోదావరి నదుల నుంచి నీటి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ ఆయనకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు.గోదావరి నీటిని తరలించేందు కు ఏపీ ప్రభుత్వం కొత్తగా నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవుతోందని, ఇది బచావత్ ట్రైబ్యునల్ తీర్పుకు విరుద్ధంగా ఉందని మంత్రి తన లేఖలో పేర్కొన్నారు. గతంలో పోలవరం ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించగా, ప్రీ ఫీజిబిలిటి నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ తిరస్కరించినట్లు గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టు స్థానంలోనే తాజాగా నల్లమల సాగర్ నిర్మాణానికి డీపీఆర్ తయారీకి ఏపీ ప్రభుత్వం టెండర్ నోటీసు విడుదల చేసిందని మంత్రి పేర్కొన్నారు.గోదావరి నదీ జలాల ట్రైబ్యునల్ తీర్పులో ' వరద జాలులు లేదా మిగులు జలాలు ' అనే పదం గురించి ప్రస్తావించలేదన్నారు. అంతర్రాష్ట నదీపై ఏదైనా ప్రాజెక్టులు నిర్మించాలంటే మిగతా రాష్ట్రాల సమ్మతి కూడా ఉండాలన్నారు. మహారాష్ట్రలోని విదర్భ, మరత్వాడ ప్రాంతాల్లో కరువు పీడిత ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయని, ఆ ప్రాంతాలకు గోదావరి వరద జాలాలను మహారాష్ట్ర ప్రభుత్వం మళ్లించుకుంటుందన్నారు.వరద ఆధారిత ప్రాజెక్టుల అంచనాలను పరిగణలోకి తీసుకోవడానికి సీడబ్ల్యూసీ లేదా జలశక్తి మంత్రిత్వ శాఖకు వద్ద ఉన్న మార్గదర్శకాలను మహారాష్ట్రకు తెలియజేయాలని కోరారు. కర్ణాటక ప్రభుత్వం కూడా గోదావరి నీటికి బదులుగా 112 టీఎంసీల కృష్ణానదీ నీటీని మళ్లించుకోవాలని చూస్తోందని మంత్రి తెలిపారుమహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు చేసిన ప్రతిపాదనలతో తెలంగాణ రాష్ట్రానికి నష్టం జరుగుతుందన్నారు. కృష్ణా, గోదావరి బేసిన్ల నుంచి ఎగువ రాష్ట్రా లు అదనపు జలాలను తీసుకుంటే తెలంగాణకు అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటి కే వీటన్నింటిపైన తెలంగాణ ప్రభుత్వం నిర్దిష్టమైన ఆధారాలతో అభ్యంతరం వ్యక్తం చేసిం దని మంత్రి ఉత్తమ్ గుర్తు చేశారు. ఆల్మట్టి ఎత్తుకు అనుమతులు ఇవ్వొద్దు కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్‌ను 524.256 మీటర్ల ఎత్తుకు పెంచేందుకు భూ సేకరణ కోసం రూ. 70 వేల కోట్లు కేటాయించి ముందుకు సాగుతోందని తెలిపారు. సుప్రీంకోర్టు స్టే ఆర్డర్ అమలులో ఉందనే విషయం గమనించాలని, ఆల్మట్టి ఎత్తును పెంచకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అల్మట్టి ఎత్తు పెంచితే తెలంగాణలో ప్రాజెక్టులకు కృష్ణా నదీ జలాలలో తీవ్రమైన ముప్పు వాటిల్లుతుందని తెలిపారు.తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు ఇవ్వండి ప్రాజెక్టులకు పీఎంకేఎస్‌వై, ఏఐబీపీ కింద ఆమోదించాలని గిరిజన ప్రాంతాలను ఎక్కువగా ప్రయోజనం కలుగుతుందన్నారు. అనుమతులివ్వాలని కోరారు. పాలమూరు-రంగారెడ్డి తొలిదశ, సమ్మక్క సారక్క ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఇప్పటికే కేంద్ర . మంత్రి రాసిన లేఖను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా జలశక్తి కార్యదర్శికి అందజేశారు. వీటితో పాటు 7460 మెగావాట్లకు సంబంధించి 5 గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను రూ. 45,650 కోట్ల వ్యయంతో ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టు, నారాయణ్‌పేట్- కొడంగల్ లిఫ్ట్ లిఫ్ట్ ఇరిగేషన పథకం, ఇంటిగ్రేటెడ్ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్, సీతమ్మసాగర్ బహుళార్థసాదక ప్రాజెక్టు, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇ రిగేషన్ పథకం, ముక్తేశ్వర (చిన్న కాళేశ్వరం) లిఫ్ట్ ఇరిగేషన్ పథకం, మోడికుం ట వాగు ప్రాజెక్టు, చనాక- కొరాట (డిస్ట్రిబ్యూటర్ సిస్టమ్) తదితర ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని కోరారు.

# పల్లె పోరు నేడు రెండో విడత

మొదటి పేజీ తరువాయి

ఎన్నికను కూడా పూర్తి చేయనున్నారు.

పల్లె పోరు నేడు రెండో విడత

హైదరాబాద్, తెలంగాణలో పంచాయతీ పోరు రసవత్తంగా జరుగుతోంది. గ్రామాల్లో ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల కంటే సర్పంచ్ ఎన్నికలే నువ్వా.. నేనా అన్నట్లుగా యుద్ధ వాతావరణంలో జరుగుతాయి. గ్రామాల్లోనే పట్టు నిలుపుకుంటేనే రాష్ట్రంలో అధికారం ఈజీగా దక్కుతుందని నాయకులు భావిస్తారు. అందుకు పల్లెల్లో పట్టు కోసం ప్రధా న పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయిమొదటి విడతలో వచ్చిన ఫలితా లకంటే.. రెండు, మూడో విడతల్లో మ రింత పట్టు సాధించాలని రాజకీయ పార్టీల నాయకులు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. అందుకు ఆయా పార్టీల రాష్ట్ర నాయకత్వం నుంచి స్థానిక నాయకత్వానికి దిశా నిర్దేశం చేస్తోంది. ప్రధానంగా అధికార కాంగ్రెస్ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ఎంపీలతో పాటు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డీసీసీ అధ్యక్షులు, ఆయా నియోజక వర్గాల ఇన్‌చార్జులు మెజార్టీగా సర్పంచ్ స్థానాలను హస్తగతం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారుఇక ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్‌తో పాటు బీజేపీ కూడా మొదటి విడతకంటే మెరుగైన స్థానాలను సాధించుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. కొన్ని చోట్ల సమాన ఓట్లతో డ్రా తీయడం వల్ల చేజారిన సీట్లు, మరికొన్నింటిలో పదుల సంఖ్య ఓట్ల తేడాతో ఓటమి చెందిన స్థానాల్లో ఇంకొంత గట్టిగా పని చేస్తే బయటపడేవాళ్లమనే చర్చ రాజకీయ పార్టీల్లో నడుస్తోంది. పొరపాట్లు పునరావృతం కావొద్దని.. మొదటి విడతలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకుని రెండు, మూడో విడతలో మరిన్ని ఎక్కువగా పంచాయతీలను తమ ఖాతాల్లో వేసుకోవాలని ఆలోచనతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో సహా మిగతా పార్టీలు ముందుకెళు తున్నాయి. ఈ క్రమంలో గ్రామాల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారుఆయా పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు కూడా తమ సొంత గ్రామాలతో పాటు నియోజక వర్గాల్లో అభ్యర్థుల విజ యం కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. గ్రా మాల్లో ఓటు ఉండి హైదరాబాద్‌తో సహా ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను తమకు ఓటేసేలా సర్పంచ్, వార్డులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు పడరాని పాట్లు పడుతున్నారు. ఓటర్లను తమవైపు తిప్పుకునే పనిలో ఆ యా పార్టీలకు చెందిన అభ్యర్థులు, నాయకులు నిమగ్నమయ్యారు.బీఆర్ఎస్ మాత్రం మొదటి విడత గ్రామాల్లో కాంగ్రెస్‌కు గట్టి పోటీ ఇచ్చామని అభిప్రాయం వ్యక్తమవుతోంది. రెండు, మూడు విడతల్లోనూ ఉత్సా హంతో పని చేసి ఎక్కువ స్థానాలను ఖాతా లో వేసుకోవాలనే ఆలోచనతో ఉన్నారు. ఇక బీజేపీ మాత్రం స్వతంత్ర అభ్యర్థుల కంటే తక్కువ సీట్లు రావడంపై అసంతృప్తితోనే ఉన్నారు. రెండో విడతలో ఎక్కువగా గెలిపించుకోవాలని తహతహతో ఉన్నారు.అధికార పార్టీతోనే అభివృద్ధి అంటూ.. అధికార కాంగ్రెస్ ఈ రెండేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఆధారపడి ప్రజల్లోకి వెళ్తోంది. ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు మాత్రం ప్రభుత్వ వ్యతిరేక ఓటును తమకు అనుకూలంగా మల్చుకునే ప్రయత్నం చేస్తోంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్, బీజేపీలు ప్రధాన అస్త్రంగా మల్చుకుంటున్నాయికాంగ్రెస్ పార్టీ మాత్రం ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే అదనంగా అమలు చేస్తున్నామని చెబుతున్నారు. గ్రామాల్లో అధికార పార్టీ గెలిస్తేనే అభివృద్ధి మరింత స్పీడ్ అవుతుందని కాంగ్రెస్ నాయకులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తూ పేద ప్రజలకు ఆకలిని తీరుస్తున్నామని ప్రతి ఇంటికీ, ప్రతి ఓటరుకు వివరించే ప్రయత్నం చేస్తున్నారువీటితో పాటు ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500లకు గ్యాస్ సిలిండర్‌తో పాటు 60వేలకు పైగా ఉద్యోగాల భర్తీ, ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలు ఏర్పాటు తదితర అంశాలను అధికార పార్టీ నేతలు వివరిస్తున్నారు. కాగా, మొదటి విడతలో 4,230 గ్రామాలకు జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ ఏకగ్రీవాలతో కలిపి 2,335 గ్రామాలను హస్తగతం చేసుకోగా, బీఆర్ఎస్ 1168 గ్రామాలు, బీజేపీ, 189, ఇతరులు 538 మంది గెలుపొందిన విషయం తెలిసిందే.

# స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**రెండవ విడత గ్రామ పంచాయతీ పోలింగ్ కు అన్ని ఏర్పాటు పూర్తి**

**నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి**

**ఉదయం 7 గంటల నుండి ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్**





తరంగాలు డిసెంబర్ 13 ఖమ్మం జిల్లా బ్యూరో : రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ప్రజలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నేడు (డిసెంబర్ 14న) రెండవ విడత గ్రామ పంచాయతీల ఎన్నికల సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కామేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేస్తూ, నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి చెక్ లిస్టు ఆధారంగా అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని, ఉప సర్పంచ్ ఎన్నిక తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు (డిసెంబర్ 14) ఆదివారం రెండవ విడతలో జిల్లా నందు ఆరు మండలాల (ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం, కామేపల్లి) పరిధిలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ పోలింగ్ లో ప్రజలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో పూర్తి అయ్యే వరకు గ్రామాలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని, మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని, ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు యం.వి. మధుసూదన్, శ్రీలత, ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ బి. శ్రీనివాసులు, తహసీల్దార్లు సుధాకర్, రవి కుమార్, యంపిడివో లు రవీందర్, జశ్వంత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారుల

# రైల్వే ప్రాజెక్ట్ కోసం ఇక ప్రజా ఉద్యమం!



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి, డిసెంబర్. 13, తరంగాలు:రైల్వే మెగా మెయింటనెన్స్ డిపో మహబూబాబాద్ లోనే ఏర్పాటు చేయడానికి సాదన కమిటీ ఆద్వర్యంలో ఈరోజు గంగపుత్ర భవనంలో విస్తృత సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ.... సాదన కమిటీ ఆద్వర్యంలో గత వారం రోజుల నుండి రైల్వే అధికారులను, ప్రభుత్వ పెద్దలను, ప్రజాప్రతినిధులను కలిసి ఈ ప్రాంతంలొ ప్రాజెక్ట్ ఆవశ్యకత గురించి తెలుపుతూ విజ్ఞప్తులు అందజేశామని, ఒక ప్రక్రియ జరిగింది అని అన్నారు. ఇక చేయాల్సింది ప్రజా ఉద్యమమే అని పేర్కొన్నారు. ప్రజలకు, విద్యార్థులకు ఈ ప్రాజెక్ట్ వల్ల జరిగే ఉద్యోగ, ఉపాది అవకాశాలపై అవగాహనా కల్పిస్తామని అన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో కొమరం భీం విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మంగళవారం మెగా ర్యాలీ నీ నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అధేవిదంగా జిల్లా లోని ప్రధాన మండలాలకు వెళ్లి విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయంచడం జరిగింది. ఇప్పటివరకు జిల్లాలోని అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు,అన్ని పార్టీల నాయకులు ఈ ప్రాజెక్ట్ కోసం చాలా కృషి చేస్తున్నారని అభినందనీయమని తెలిపారు. ప్రాజెక్ట్ తరలిపోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై రాజకీయాలకతీతంగా ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశం లో సాదన కమిటి కన్వీనర్ డా. డోలి సత్యనారాయణ, కో ఆర్డినేటర్ మైస శ్రీనివాస్, కో కన్వినర్ లు మార్నేని వెంకన్న, ఎండి ఖలీల్, సమ్మెట రాజమౌళి, గుగ్గిళ్ల పీరయ్య మాదిగ, పిల్లి సుధాకర్, మండల వెంకన్న, మహ్మద్ ఫరీద్,కొత్తపల్లి రవి, కొండ్ర ఎల్లయ్య, బోడ లక్ష్మణ్,మైస నాగయ్య,కంచ వెంకన్న, మామిడాళ సత్యనారాయణ,సంపంగి రామచంద్రు, పులి శ్రీనివాస్,ప్రమ్ చంద్ వ్యాస్, రావుల సమ్మయ్య,వడ్డెబోయిన శ్రీనివాస్, పట్టాభి.లక్ష్మణ్, దుగ్గి గోపాల్,విష్ణువర్ధన్,మహ్మద్ జానీ,యాకయ్య, హెచ్. లింగయ్య,గౌస్ పాషా, జంపాల యాకయ్య, దేవి ఉపేందర్, మచ్చ వెంకన్న,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

**కాట్రపల్లి గ్రామ ప్రజలకు**

## కృతజ్ఞతలు జల్లే మహేష్



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,డిసెంబర్.13, తరంగాలు:కేసముద్రం మండలంలో కాట్రపల్లి గ్రామంలో స్థానిక ఎన్నికల ఫలితాలలో గెలుపొందిన 1 వ వార్డు సభ్యుడిగా నన్ను ఆశీర్వదించి గెలిపించిన ఓటర్ మహాశయులకు ధన్యవాదాలు తెలిపిన జల్లే మహేష్,గ్రామ ప్రజలందరికీ ,మరొకసారి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ ప్రజలకు సేవ చేసే ఈ అవకాశాన్ని కలిగించినందుకు నిత్యం ప్రజాసేవలో ఉంటూ గ్రామ అభివృద్ధికి నా వంతు బాధ్యత వహించి బాధ్యతగా గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని గ్రామ ప్రజలకు ధన్యవాదాలు. తెలిపారు.

**పూర్వ విద్యార్థి తండ్రి**

## కర్మకాండలకు చేయూత

**గుగులోత్ కిషన్ నాయక్ గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13, తరంగాలు:సిరోలు మండలం, కొత్తూరు( సి) గ్రామంలోని బచ్చలకూర వెంకన్న ఇటీవల అకాల మరణం కావడం వలన తల్లి, తండ్రి లేక అనాధక మారిన పూర్వ విద్యార్థి బచ్చలకూర మౌనిక. కొత్తూరు సి ప్రాథమిక పాఠశాలలో నాడు ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేసిన గూగులోతు కిషన్ నాయక్ వద్ద చదువుకున్న పూర్వ విద్యార్థిని అనాధ మారగా ఆ కుటుంబానికి తన పూర్వ విద్యార్థికి తండ్రి పదో రోజు కర్మలకు తన సొంత ఆర్థిక సహకారంతో 50 కేజీల బియ్యాన్ని సహాయ సహకారాన్ని అందించారు. విద్యార్థి చదువు కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని కిషన్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంల కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి,మౌనిక బంధువులు బచ్చలికూర మైసూర్, మల్లికాంబ పాల్గొన్నారు

# పాఠశాల నిర్వహణకు 'స్కూల్ ఫస్ట్' యాప్

**స్టడీ మెటీరియల్ నుంచి ఆన్‌లైన్ పరీక్షల విశ్లేషణ వరకు**

**సులభతరం %-% ఈటి టెక్ ఎక్స్ సమ్మిట్‌లో లాంచ్.**





వరంగల్ ప్రతినిధి, 13 డిసెంబర్, తరంగాలు: పాఠశాలల నిర్వహణను మరింత సులభతరం చేసే 'స్కూల్ ఫస్ట్' మేనేజ్మెంట్ యాప్‌ను లైఫ్ బోర్డ్ టెక్నాలజీ సంస్థ ఈటి టెక్ ఎక్స్ సమ్మిట్‌లో ఆవిష్కరించింది. ప్రముఖ విద్యావేత్త, బ్రెయిన్ ఫీడ్ ఫౌండర్ డాక్టర్ అశోక్ పాండే ఈ యాప్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా బ్రెయిన్ ఫీడ్ కాకాని బ్రహ్మం మాట్లాడుతూ, స్కూల్ ఫస్ట్ యాప్ ద్వారా స్టడీ మెటీరియల్, ఆబ్జెక్టివ్ ఆన్‌లైన్ పరీక్షలు, విద్యార్థుల పనితీరుపై సమగ్ర విశ్లేషణలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇది విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారుఒయాసిస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జె.ఎస్. పరంజ్యోతి మాట్లాడుతూ, ఈ యాప్‌ను 'స్కూల్ జోన్', 'ఫ్యామిలీ జోన్' అనే రెండు విభాగాలుగా రూపొందించామని, విద్యార్థులు%-%తల్లిదండ్రులు%-%పాఠశాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని చెప్పారు. ప్లే స్టోర్ ద్వారా ఈ యాప్‌ను సులభంగా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యావేత్తలు, స్కూల్ లీడర్లు, కరస్పాండెంట్లు పాల్గొని, 'స్కూల్ ఫస్ట్' యాప్ పాఠశాలలకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగకరమని ప్రశంసించారు.

# పల్స్ పోలియో.. 'రెండు చుక్కలు - నిండు జీవితం



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి, డిసెంబర్. 13, తరంగాలు:రాష్ట్రంలో 'రెండు చుక్కలు - నిండు జీవితం' నినాదంతో ఈనెల 21న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ డ్రైవ్లో భాగంగా 5 ఏళ్ల లోపు సుమారు 54 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యం. దీని కోసం రాష్ట్ర వ్యాప్తంగా 38,267 పోలియో బూత్లు ఏర్పాటు చేశారు. తొలిరోజు బూత్ల వద్ద, తర్వాత రెండు రోజులు ఇంటింటికీ తిరిగి టీకాలు వేస్తారు.

**లక్కాకుల కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శ..**



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్.13, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ని కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన లక్కాకుల సత్యనారాయణ తండ్రి లక్కాకుల ఐలయ్య 106 సంవత్సరాల వయోవృద్ధుడు ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న సమ్మిగౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఐలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్యగౌడ్. ఈకార్యక్రమంలో లక్కాకుల సత్యనారాయణ, వంశీ, అనిల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని గ్రామ అభివృద్ధిని సాధించండి

తరంగాలు డిసెంబర్ 13 ఖమ్మం జిల్లా బ్యూరో : కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల ను గెలిపించుకొని గ్రామాల అభివృద్ధికి సహకరించాలని, ప్రచారంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పీటిసి మేకల మల్లి బాబు యాదవ్, షేక్ ఫతే మహమ్మద్, ధనియాకుల హనుమంతరావు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో రెండో దశ పోలింగ్ కు శుక్రవారం నాడు సాయంత్రం ఐదు గంటల వరకు ప్రచార పర్వం ముగియనుండడంతో నాయకులు చివరిగా ఆయా ప్రాంతాలలో సుడిగాలి పర్యటన జరిపి ప్రచారం నిర్వహించారు. కామేపల్లి మండలంలో పండితాపురం నెమలిపురి మండలంలోని ఇతర గ్రామాలలో నాయకులు పర్యటించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి జరగాలంటే మంచి నాయకుడిని ఎన్నుకోవాలని, అధికార పార్టీ అయి ఉంటే నిధులు ఆ గ్రామాలకు మామూలుగా వచ్చే నిధులు కంటే ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, వాటి ద్వారా పెండింగ్ లో ఉన్న అంతర్గత రోడ్లు, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు సాగునీరు లాంటి గ్రామ సమస్యలను పరిష్కరించుకోవచ్చని, వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సర్పంచ్ అభ్యర్థులు ధరావత్ అనురాధ, మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, బానోతు నరసింహ నాయక్, ధనియాకుల మాధవరావు, షేక్ రబ్బానీ పాషా కొమ్మినేని శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి రాంబాబు దమ్మాలపాటి సత్యం, ఇమ్మడి రామనాథం మేకల మల్లికార్జునరావు, దొడ్ల వేణు ఉప్పుగండ్ల వీరభద్రం, దండగల దేవేంద్ర జక్కంపూడి వెంకటేశ్వర్లు, బోడ శ్రీను బోడ శంకర్, మేకల లక్ష్మీనారాయణ, ధరావత్ లాలు దొడ్డ పరమేష్, భూక్య అరుణ, మొగిలి శ్రీను బండి ఉపేందర్, బానోతు రామచంద్రు చల్ల మల్లయ్య, గుగులోతు బావ్ సింగ్, చల్ల స్వాతి, దిండిగల శబరి నాథ్, తీరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, జన్నారపు లింగయ్య, బానోతు స్వర్ణకుమారి, తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న కోరం కనకయ్య, రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి , డిసిసిబి మల్లి బాబు యాదవ్



# విద్యారంగ సేవకుడికి ప్రజాప్రతినిధిగా గుర్తింపు

కేసముద్రం, మహబూబాబాద్, డిసెంబర్. 13,తరంగాలు:కేసముద్రం మండల కేంద్రంలో 19 సంవత్సరాల క్రితం శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ ను స్థాపించి, అంచెలంచెలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తూ నేడు సుమారు 1800 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, 120 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ విద్యారంగంలో చెరగని ముద్ర వేసిన ప్రముఖ విద్యావేత్త శ్రీ చిర్ర యాకాంతం గౌడ్,ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తన స్వగ్రామమైన నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామ సర్పంచిగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో శని వారం ఆయన పాఠశాలకు విచ్చేయగా, పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఆయనకు పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. విద్యారంగంలో సేవాభావంతో ముందుకు సాగిన వ్యక్తి



బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన చిర్ర యాకాంతం గౌడ్



ప్రజాసేవలోకి రావడం ఆనందకరమని ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు ఈ సందర్భంగా చిర్ర యాకాంతం గౌడ్,మాట్లాడుతూ గ్రామాభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి తనవంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు. విద్యా%- %పరిపాలన రంగాల్లో ఆయన సేవలు మరింత విస్తరించాలని పాఠశాల కుటుంబం ఆకాంక్ష వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఫోటోగ్రాఫర్ కూర్ణ నగేష్ దశదిన

## గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. 13 తరంగాలు:కిష్టాపురం కేసముద్రం మున్సిపాలిటీ కి చెందిన కేసముద్రం మండలం సీనియర్ ఫోటో గ్రాఫర్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు కూర్ణ నగేష్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు..అనంతరం కూర్ణ నగేష్ ఫోటో కి పూలమాల వేసి నివాళి అర్పించి, వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

### ఫోటో గ్రాఫర్ కూర్ణ నగేష్

## కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సాయం



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. 13 తరంగాలు: కేసముద్రం మున్సిపాలిటీ కిష్టాపురంకు చెందిన కేసముద్రం మండలం సీనియర్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు కూర్ణ నగేష్ ఇటీవల మరణించారు. ఈనేపథ్యంలో కేసముద్రం పూర్వ మిత్రులు నగేష్ కుటుంబ సభ్యులకు 41.600 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుర్నా నాగేష్ క్లాస్ మెంట్ ఫ్రెండ్స్ మహమ్మద్ తాజుద్దీన్ గార్లపాటి యాదవ రెడ్డి దలువే శ్రీనివాస్ జి శ్రీనివాస్ పోకల శ్రీనివాస్ రాజిరెడ్డి తంగిలపల్లి భాస్కర్ వి శంకరయ్య శీలం శ్రీనివాస్ ఆగే శ్రీనివాస్ చీకటి మల్లయ్య బండి ప్రభాకర్ దేవేందర్ గాంధీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

### కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతోనే

## గ్రామాల అభివృద్ధి సాధ్యం



హనుమకొండ టౌన్, : హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం పరిధిలోని బైరంపల్లి, సిద్ధాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన స ర్పంచ్ అభ్యర్థులు కల్లెబోయిన కుమారస్వామి, మంద రాజు, వార్డు మెంబర్ల గెలుపు కోసం నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజును గ్రామాలలోని మహిళామణులు సాంప్రదాయ కోలాటలతో స్వా గతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే సర్పం చ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల తో కలిసి ఇం టింటా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరా రు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినాక పేద ప్రజలు కడుపునిండా తినాలనే సంకల్పంతో సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుందని అన్నారుగత ప్రభుత్వం ప దేళ్ల పాలనలో అర్హులైన పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. మహిళాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఇందిరమ్మ చీరలు అందిస్తుందని తెలిపారు. సిద్ధాపూర్ గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని, గ్రామ సర్పంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మంద రాజును భారీ మెజార్టీతో గెలిపించాలనిరాజు నాకు చిన్న కొడుకు లాంటివా డని కష్టపడే మనస్తత్వం ఉన్నవాడని, పేదింటి బిడ్డ అని మంచి చేసే వ్యక్తి అని ప్రజలందరూ గమనించాలని రాజు కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనాక మహిళలను కోటీశ్వరురాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని మహిళలకు పెట్రోల్ బంకు, సోలార్ పవర్ బస్సులు, వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని అలాగే ఇప్పటివరకు గ్రామంలో 24 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని, ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియని అన్నారుఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లాకి కిసాన్ అధ్యక్షు లు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూరు ఏఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, అసంపర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్రెడ్డి, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత ఎన్నికలను విజయవంతం చేయాలి:ఏసీపీ శ్రీనివాసులు



తరంగాలు డిసెంబర్ 13 ఖమ్మం జిల్లా బ్యూరో : రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు తెలిపారు. కారేపల్లి, కామేపల్లి మండలం రెండో విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పురస్కరించుకొని ఎన్నికల బందోబస్త్ కు కేటాయించిన పోలీస్ సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమం కామేపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..పోలింగ్, ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకొవాల్సిన ముందస్తు బందోబస్తు చర్యలు చేయాలన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు, ఇతర




ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్తపడాలన్నారు. పోలింగ్ కేంద్రాలోకి ఓటర్లు వచ్చి వేళ్ళే మార్గాలలో వాహనాలు పార్కింగ్ చేయకుండా చూసుకోవాలన్నారు. ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం ఇవ్వడంతో పాటు అదనపు పోలీసు బలగాలను రప్పించుకోవాలన్నారు.

## ప్రజా సంక్షేమ పథకాలతోనే కాంగ్రెస్ గెలుపు

### అత్యధిక పంచాయతీలు కాంగ్రెస్ వే

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి

ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 13(తరంగాలు) కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వల్లే మొదటి దశ పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపొందారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,



రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు మంత్రివర్గ సభ్యుల సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందని, ఆ ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పల్లెల్లో ప్రజలు కాంగ్రెస్ కే పట్టం కడుతున్నారని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలిచిన సర్పం చ్ లకు, ఉప సర్పంచ్ లకు,వార్డ్ మెంబర్ లకు అభినందనలు తెలిపారు,అదేవిధంగా గెలిచిన సర్పంచ్ లు ప్రజాపాలనను ప్రజలకు ఇంకా చేరువచేస్తూ పార్టీ ప్రిష్టతకు తోడ్పడాలని, మిగిలి ఉన్న రెండు దశల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులే గెలవబోతున్నారని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికునివలె పని చేయాలని కోరారు

### సురేందర్‌కు హన్మకొండ జిల్లా

## నేషనల్ ఫెలోషిప్ అవార్డు



భీమదేవరపల్లి, :హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామనికి చెందిన సామాజిక వేత్త, బీసీ ఉద్యమ నాయకుడు అనేక సామాజిక పోరాటాలు చేసిన మండల సురేందర్ కు, పద్మశాలి 2025 కు గాను మహాత్మా జ్యోతి భా పులే నేషనల్ ఫెలోషిప్ అవార్డు ను డాక్టర్ ఏస్.సుమనాక్షర్, జాతీయ దళిత సాహిత్య అకాడమి అధ్యక్షులు న్యూ ఢిల్లీ వారి చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మండల సురేందర్ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన డాక్టర్ జితేందర్ మను భారతీయ దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, దక్షిణ రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ జాతీయ అవార్డుతో భాధ్యత పెరిగి బహుజనుల పక్షాన ఉద్యమాలు చేస్తూ సమాజంలో అంతరాలను తొలగించుటకు భాధ్యత పెరిగిందని, త్రికరణ శుద్ధితో బాధ్యత నెరవేరుస్తూ ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూనే ఉంటానన్నారు. తన సేవలను గుర్తించి ఈ అవార్డు రావడానికి సహకరించిన చిప్ప వెంకటేశ్వర్లు నేత కు కృతజ్ఞతలు తెలిపారు.

# పున్నెలులో సర్పంచ్ సమరం

# త్రిముఖ పోరు...!

**గెలుపు తేల్చేది ఎవరు?**

ఇద్దరు మాజీ సర్పంచ్లు కాంగ్రెస్ యువ నేత సుధీర్
గెలుపు తేల్చేది ఎవరు? దళిత, ముదిరాజ్ మైనార్టీ ఓట్లే కీలకం
అనుభవం పేరుతో పాత పాలనా? మార్పు కోరుతున్న గ్రామమా?
ఓట్లు చీలేనా? లేక స్పష్టమైన తీర్పు వస్తుందా?
అధికార కాంగ్రెస్‌కు బలం - యువ నాయకత్వం, ప్రభుత్వ పథకాలు
మాజీ సర్పంచ్ల మధ్య ఓటు బ్యాంక్ విభజనతో లాభపడే ఎవరు?
పున్నెలు ఎన్నికల్లో 'గేమ్ ఛేంజర్'గా దళితం మైనార్టీ ఓటర్లు
చివరి క్షణం వరకు ఉత్కంఠం గ్రామ రాజకీయాలు వేడెక్కిన వేళ!
పున్నెలు తీర్పు ఏ వైపు? ప్రజల చేతుల్లోనే అధికారం

ఐనవోలు,డిసెంబర్ 13,తరంగాలు: ఐనవోలు మండలం పున్నెలు గ్రామంలో జరగనున్న సర్పంచ్ ఎన్నికలు ఈసారి సాధారణ పోటీగా కాకుండా త్రిముఖ రాజకీయ సమరంగా మారాయి. ఇద్దరు మాజీ సర్పంచ్లు తిరిగి బరిలోకి దిగగా, అధికార కాంగ్రెస్ పార్టీ తరఫున యువ నాయకుడు సుధీర్ పోటీ చేయడం ఈ ఎన్నికలకు ప్రత్యేక ప్రాధాన్యత తీసుకొచ్చిందిఇద్దరు మాజీ సర్పంచ్లు అనుభవం బలం, వ్యతిరేకత భారంగ్రామాన్ని గతంలో పాలించిన ఇద్దరు మాజీ సర్పంచ్లకు వ్యక్తిగత పరిచయాలు, వర్గ మద్దతు ఉన్నప్పటికీవారి పాలనపై ఉన్న అసంతృప్తి,??"మళ్లీ పాత పాలనా?" అనే ప్రశ్న,ఒకే సామాజిక వర్గాల్లో ఓట్లు చీలే పరిస్థితి,వారి గెలుపు అవకాశాలను కొంత మేర తగ్గిస్తున్నాయి. ఇద్దరూ ఒకే ఓటు బ్యాంక్‌ను లక్ష్యంగా చేసుకోవడంతో పరస్పరం నష్టం చేసుకునే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోందిఅధికార కాంగ్రెస్ అభ్యర్థి సుధీర్ %–% యువత, ప్రభుత్వం అస్త్రాలుఅధికార కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న సుధీర్కు ప్రధాన బలం యువ నాయకత్వం,ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రభావం,కొత్త పాలన %–% కొత్త ఆలోచనలు" అనే ప్రచార వ్యూహంముఖ్యంగా గ్రామంలో మార్పు కోరుకునే యువత, మహిళా ఓటర్లు సుధీర్ వైపు మొగ్గు చూపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. కీలకం కానున్న దళిత మైనార్టీ ముదిరాజ్ ఓట్లుఈ ఎన్నికలో అసలు గేమ్ చేంజర్గా మారనున్నవి దళిత, మైనార్టీ ముదిరాజ్ ల ఓట్లు.మొత్తం ఓటర్లలో వీరి సంఖ్య గణనీయంగా ఉండడం గత ఎన్నికల్లో స్పష్టంగా ఏ ఒక్క వర్గానికి పూర్తిగా వెళ్లని నేపథ్యంఅభివృద్ధి, సంక్షేమం, గౌరవం అంశాలపై ఓటు వేయాలనే భావనఈ వర్గాల ఓట్లు ఏ వైపు పడతాయన్నదే తుది ఫలితాన్ని నిర్ణయించనుంది. మాజీ సర్పంచ్ల మధ్య ఓట్లు చీలితే,దళిత%–మైనార్టీ ఓట్లను కాంగ్రెస్ అభ్యర్థి సమీకరించగలిగితే,అధికార పార్టీ పథకాల ప్రభావం పనిచేస్తేసుధీర్ గెలుపు అవకాశాలు మెరుగ్గా కనిపిస్తున్నాయి.

తుది విశ్లేషణ

పున్నెలు సర్పంచ్ ఎన్నికల్లో:

అనుభవం కొత్త నాయకత్వం,వ్యక్తిగత రాజకీయాలు ప్రభుత్వ మద్దతు,పాత వర్గాలు నిర్ణాయక ఓటర్లుఅనే అంశాల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. చివరకు దళిత–మైనార్టీ ఓటర్ల నిర్ణయమే పున్నెలు గ్రామానికి వచ్చే సర్పంచ్ ఎవరో తేల్చనుందిపున్నెలులో గెలుపు కేవలం అభ్యర్థి బలంతో కాదు%ొ% ఓటర్ల సమీకరణతోనే

## హసన్ పర్తి లో పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ ప్రతినిధి,13 డిసెంబర్, తరంగాలు:

హసన్ పర్తి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. మండల పరిధిలో ఎన్ని గ్రామ పంచాయతీలలో పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన పిఓలు, ఓపిఓలు వచ్చారా అని, పోలింగ్ సామగ్రి పంపిణీ నిర్వహణకు ఏర్పాట్లు, రూట్ల వారీగా వాహనాల ఏర్పాట్లు, ఎన్నికల సిబ్బందికి భోజన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి వాటికి సంబంధించిన వివరాలను ఎంపీడీవో సుమన వాణి, మండల ప్రత్యేకాధికారి సంజీవరెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా బ్యాలెట్ పేపర్లు అన్ని సరిగా ఉన్నాయా లేదా చెక్ చేశారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజర్వ్ లో ఉన్న పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెండో విడతలో హనుమకొండ జిల్లాలో హసన్ పర్తి, ధర్మసాగర్, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో ఆదివారం పోలింగ్ జరగనుందని తెలిపారు. ఈ ఐదు మండలాల్లో 73 గ్రామపంచాయతీలు, 694 వార్డులున్నాయని పేర్కొన్నారు. రెండో విడత మండలాల్లో ఐదు గ్రామపంచాయతీలు సర్పంచ్, వార్డు, ఉపసర్పంచ్ స్థానాలు అన్నీ కలిపి ఏకగ్రీవమయ్యాయని, ఒక గ్రామంలో సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైందని అన్నారు. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో జిల్లా లోని 67 సర్పంచి స్థానాలకు , 570 వార్డు



స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. రెండో విడతలోని పెద్ద గ్రామపంచాయతీలలో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఆలస్యం జరగకుండా త్వరగా పూర్తిచేసే విధంగా ఎక్కువ కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రెండు వేలకు పైగా ఓటర్లు ఉన్న ప్రతి గ్రామపంచాయతీలో ఓట్ల లెక్కింపునకు మూడు కౌంటింగ్ టేబుల్స్ వేసి ఓట్ల లెక్కింపును చెపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడో విడత ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందన్నారు. ఏకగ్రీవ గ్రామపంచాయతీ లతోపాటు మొదటి విడత ఎన్నికలు పూర్తయిన మండలాల్లోనూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందన్నారు . ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలు, సమావేశాలకు అనుమతి లేదన్నారు. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో ఐదు మండలాల్లో 18 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించామని, అక్కడ మైక్రో అబ్జర్వర్ విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారుమొదటి విడత గ్రామపంచాయతీలలో ఒక వార్డు తర్వాత ఒక వార్డు కౌంటింగ్ చేయడంతో పోలింగ్, కౌంటింగ్ లో కొంత ఆలస్యం జరిగిందని, అలా కాకుండా కౌంటింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా దృష్టిని సారించినట్లు తెలిపారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే శిక్షణ పొంది ఉన్నారని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా ఎన్నికలను నిర్వహిస్తున్నారని తెలుజేశారురెండో విడత పై ప్రత్యేక దృష్టిని సారించామని, పెద్ద గ్రామాలైన ధర్మసాగర్, నాగారం గ్రామాలలో ఎక్కువ టేబుల్స్ పెట్టాలని, ధర్మసాగర్ లో ఏడు టేబుల్స్ తో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు.

### ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకోవాలి

హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఓటు హక్కు అనేది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని, ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని, పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, తాగునీరు, దివ్యాంగుల కోసం వీల్ చైర్ ఏర్పాటు చేస్తున్నామని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, బిఎల్వో లు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈనెల 14వ తేదీన (ఆదివారం ) ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ఉంటుందని, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత కౌంటింగ్ ప్రారంభించి సర్పంచ్, వార్డు స్థానాల ఫలితాలను ఎన్నికల అధికారులు ప్రకటిస్తారు. ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేశారు

## వెంకటాపూర్‌లో కాంగ్రెస్ జోరు

సర్పంచ్ అభ్యర్థిగా
మారపల్లి సురేష్ లేడీ పర్సు గుర్తు






వర్ధన్నపేట,డిసెంబర్ 13, తరంగాలు: ఐనవోలు మండలం వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోంది. సర్పంచ్ అభ్యర్థిగా మారపల్లి సురేష్ బరిలో నిలవగా, ఆయనకు లేడీ పర్సు గుర్తు కేటాయించారు. అధికారం లేకున్నా గ్రామ సమస్యలపై స్పందించే నైజం సురేష్ సొంతమని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలో గుంతలమయంగా మారిన రోడ్ల సమస్యను ముందుగానే గుర్తించిన సురేష్, ప్రజల సహకారంతో వాటిని బాగుపర్చే పనులు చేపట్టి ప్రశంసలు అందుకున్నారు. సర్పంచ్ పదవి లేకపోయినా అభివృద్ధి పనులపై చొరవ చూపుతూ ప్రజలకు అండగా నిలిచిన తీరు ఆకట్టుకుంటోంది. తాగునీరు, డ్రైనేజీ, గ్రామ రోడ్లు, పరిశుభ్రత వంటి సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పరిష్కార దిశగా అడుగులు వేస్తున్న సురేష్‌కి గ్రామ ప్రజల మద్దతు పెరుగుతోంది. గ్రామ అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికలతో ముందుకెళ్తున్న ఆయనకు ఈ ఎన్నికల్లో మంచి ఫలితం వస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థుల బకాయిలు విడుదల చేయాలి

**టీఎస్ఎస్ఎ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం**



ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 13,తరంగాలు : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యపై నిజమైన ప్రేమ ఉంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు రావలసిన వేలకోట్ల రూపాయల స్కాలర్‌షిప్‌లు, ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ (టీఎస్ఎస్ఎ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం డిమాండ్ చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ మీటింగ్‌లో ప్రొఫెసర్ కాసిం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యపై ఎక్కువ ప్రేమ ఉందని వ్యాకాయానించిన నేపథ్యంలో దామల సత్యం స్పందించారు. ముఖ్యమంత్రికి విద్యపై నిజంగా ప్రేమ ఉంటే పేద విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించాలని, వేలకోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయాలని కోరారు. విద్యార్థుల గురుకులాలకు సొంతభవనాలు నిర్మించాలని, స్కాలర్‌షిప్‌లు, ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని సత్యం పేర్కొన్నారు. వేలకోట్ల బకాయిలను విడుదల చేయకుండా పేద విద్యార్థులను బాధపెడుతున్నప్పుడు ప్రొఫెసర్ కాసిం ముఖ్యమంత్రిని పొగడడం బాధాకరమని విమర్శించారు. ప్రొఫెసర్ కాసిం ఈ విషయాన్ని ముఖ్యమంత్రికి గుర్తు చేయవలసిందిగా, పేద విద్యార్థుల పట్ల ఆయనకున్న ప్రేమను చర్యల ద్వారా చాటుకోవాలని టీఎస్ఎస్ఎ తరఫున డిమాండ్ చేశారు.

## పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**రంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వ వరంగల్ ప్రతినిధి, 13 డిసెంబర్, తరంగాలు: రెండవ విడతలో ఆదివారం నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు–2025 లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గీసుకొండ మండలంలోని గీసుగొండ జెడ్పిహెచ్ఎస్, సంగెం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్, దుగ్గొండి మాండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో నల్లబెల్లి మండలంలోని సుమంగలి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం తమకు అందజేసే సామాగ్రిని జాగ్రత్తగా క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, అదనపు సామాగ్రి ఆర్.ఓ జోనల్ అధికారుల వద్ద ఉంటుందని అవసరమైన వారు ఆయా



అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఫామ్ 9 ప్రకారం సిబ్బంది తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ చెక్ చేసుకోవాలని , పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం అందించిన సామాగ్రిని జాగ్రత్తగా సీల్ చేసి డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు. సిబ్బందికి సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ప్రత్యేకంగా ట్రైనింగ్ కూడా ఏర్పాటు చేశామని వాటి ద్వారా సందేహాలను నివృత్తి చేసుకొని ఎలాంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాం రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, ఎం పి డి ఓ లు, తహసీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్ల పరిశీలన



వరంగల్ తరంగాలు, 13 డిసెంబర్, తరంగాలు:

వరంగల్ జిల్లాలో రెండవ విడతలో భాగంగా నల్లబెల్లి, దుగ్గొండి, సంగెం, గీసుగొండ మండలాల్లో ఆదివారం నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా, 74 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా లైవ్‌గా పర్యవేక్షించేందుకు అవసరమైన ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో సిద్ధం చేశారు. ఈ వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లను సాధారణ ఎన్నికల అబ్జర్వర్ శ్రీమతి బాల మాయాదేవితో కలిసి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ఈ సందర్భంగా వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకున్న సాంకేతిక ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ రోజున ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి రామ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, తదితర అధికారులు పాల్గొన్నారు.

??

## అయినవోలు మండలంలో
# ఉద్యోగ సంఘాల

### "రాజకీయ ఎంట్రీపై పెరుగుతున్న ప్రశ్నలు"

## స్వచ్ఛ రాజకీయాల నినాదమా? లేక పెట్టుబడుల రాజకీయమా?





అయినవోలు ప్రతినిధి, డిసెంబర్ 13,తరంగాలు :

అయినవోలు మండలంలో ఇటీవల చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగుతూ, తమ ప్రతినిధులను ఎన్నికల బరిలో నిలిపి భారీగా పెట్టుబడులు పెడుతున్నాయనే ఆరోపణలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి.

ఉద్యోగ హక్కుల పరిరక్షణ కోసం ఏర్పడిన సంఘాలు ఇప్పుడు రాజకీయ అధికారాన్ని హస్తగతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నాయా? అన్న ప్రశ్నకు స్పష్టమైన సమాధానం కనిపించడంలేదు.అధికార పక్షానికి వ్యతిరేకమా? అవసర రాజకీయమా?ఉద్యోగ సంఘాలు అధికార పక్షానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయన్న ప్రచారం ఒకవైపు వినిపిస్తుండగా, మరోవైపు అదే అధికార వ్యవస్థతో రేపు అవసర రాజకీయాలకు సిద్ధమవుతారా అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయిప్రజల సమస్యల పేరిట రాజకీయాల్లోకి వచ్చి, చివరికి అధికార భాగస్వాములుగా మారితే అది ప్రజాస్వామ్యానికి మేలా? ముప్పా? అనే సందేహాలు తలెత్తుతున్నాయి.

### ఓటుకు నోటు రాజకీయానికి మళ్లీ ఊపిరా???

రాజకీయాల్లో సమూల మార్పు కావాలని నినాదాలు ఇచ్చేవారే, ఎన్నికల వేళ డబ్బు ప్రవాహానికి దారి తీస్తే, అది నిజంగా స్వచ్ఛ రాజకీయమేనా?ఓటుకు నోటు రాజకీయాన్ని ఖండిస్తూ, అదే మార్గంలో పెట్టుబడులు పెట్టడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండల ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.ప్రతిపక్షంతో కలిసి అభివృద్ధి సాధ్యమా??గ్రామాభివృద్ధి కోసం అన్ని రాజకీయ శక్తులు కలిసిరావాలన్న వాదన వినిపిస్తున్నా, ఆ సహకారం ప్రజల ప్రయోజనాల కోసమేనా? లేక వ్యక్తిగత రాజకీయ ఎదుగుదల కోసమా? అన్నది తేలాల్సి ఉంది.ప్రతిపక్షంతో కలిసి పనిచేస్తామని చెప్పి, ఆ ముసుగులో స్వలాభ రాజకీయాలు చేస్తే అది అభివృద్ధికి అడ్డుగానే మారుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంప్రజలు కోరేది ఏమిటంటఅయినవోలు మండల ప్రజలు కొత్త రాజకీయ ప్రయోగాల కంటే డబ్బు లేని రాజకీయాలు పారదర్శకతజప్రజాసమస్యలపై నిజమైన నిబద్ధత కోరుకుంటున్నారు.


### ముగింపు

ఉద్యోగ సంఘాల రాజకీయ ప్రవేశం తప్పు కాదు. కానీ ఆ ప్రవేశం విలువలతో కూడినది కాకుండా, పెట్టుబడుల రాజకీయంగా మారితే, ప్రజాస్వామ్యం బలపడదు %–% మరింత బలహీనపడుతుంది.అయినవోలు మండలంలో ఇప్పుడు అవసరం కొత్త అభ్యర్థులు కాదు%ొ% కొత్త రాజకీయ సంస్కృతి

# ఓటర్లను ఆకట్టుకునేలా గ్రీన్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

**ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**







వరంగల్ ప్రతినిధి, 13 డిసెంబర్, తరంగాలు: వరంగల్ జిల్లాలో రెండో విడతలో ఆదివారం జరగనున్న ఎన్నికలకు పలు పోలింగ్ కేంద్రాలను గ్రీన్ పోలింగ్ కేంద్రాలుగా సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో రెండో విడతలో ఈ నెల 14వ తేదీన ఆదివారం జిల్లాలోని నాలుగు మండలాల్లో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రతి మండలానికి రెండు చొప్పున హరిత (గ్రీన్) పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.గ్రీన్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లను ఆకుపచ్చని తోరణాలతో స్వాగతం పలుకుతూ గ్రీన్ మ్యాట్లు వేశారు. ఈ పోలింగ్ కేంద్రాల ముందు ఓటర్లను ఆకట్టుకునే విధంగా ముగ్గులు వేశారు. అదేవిధంగా వయో వృద్ధులు, దివ్యంగుల సౌకర్యం కొరకు విల్ చైర్ లను ఏర్పాటుచేశారు. ఈ మేరకు గీసుకొండ మండలం: గీసుకొండ, గంగాదేవిపల్లి పోలింగ్ కేంద్రాలు,దుగ్గొండి మండలం: వెంకటాపూర్, దేశాయిపల్లి పోలింగ్ కేంద్రాలు, నల్లబెల్లి మండలం: నల్లబెల్లి సుమంగళి ఫంక్షన్ హాల్, నందిగామ పోలింగ్ కేంద్రాలు, సంగెం మండలం: సంగెం జడ్పీ హై స్కూల్, మొండ్రాయి పోలింగ్ కేంద్రాలు ఓటర్లను ఆకట్టుకునేలాహరిత పోలింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దినట్లు కలెక్టర్ తెలిపారు.ఆహ్లాదకరమైన, వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఓటర్లను కలెక్టర్ కోరారు.




### గ్రామస్థుల నుంచి డబ్బులు
## వసూలు చేసిన సర్పంచ్ అభ్యర్థి

**నల్గొండ జిల్లాలో విచిత్ర ఘటన**


**ఓటమి తట్టుకోలేక డబ్బుల వసూలు**

**దేవుడి ఫొటోతో ఊరంతా తిరుగుడు**



నల్గొండ , డిసెంబర్ 13 (తరంగాలు ప్రతినిధి):తెలంగాణలో పంచాయతీ ఎన్నికల వేడి ఇంకా చల్లారకముందే నల్గొండ జిల్లాలో ఒక విచిత్ర ఘటన చోటుచేసుకుంది. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన ఓ అభ్యర్థి, ఎన్నికల ముందు గ్రామస్థులకు ఇచ్చిన డబ్బులను తిరిగి వసూలు చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. నార్కట్‌పల్లి మండలం ఔరవాని గ్రామంలో ఈ ఘటన జరిగింది. ఔరవాని గ్రామానికి చెందిన కల్లూరి బాలరాజు బీఆర్ఎస్ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచాడు. కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన జక్కల పరమేశ్‌తో ప్రధాన పోటీ నెలకొంది. రెండు రోజుల క్రితం జరిగిన తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో పరమేశ్, బాలరాజుపై సుమారు 450 ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించాడు. ఈ ఎన్నికల్లో బాలరాజు దాదాపు రూ.10 లక్షల వరకు ఖర్చు చేసినట్లు గ్రామస్థులు చెబుతున్నారు.ఓటమి తేడా ఎక్కువగా ఉండటంతో తీవ్ర నిరాశకు గురైన బాలరాజు, తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన డబ్బులు తిరిగి తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లు అతని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయి ఉంటే వదిలేసేవాళ్లమని, కానీ భారీ ఆధిక్యంతో ఓటమి రావడంతో ఇలా చేయాల్సి వచ్చిందని వారు వ్యాఖ్యానించారు. బాలరాజు ఒక చేతిలో దేవుడి ఫొటో పట్టుకుని గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ, తనకు ఓటు వేసినవారు దేవుడిపై ప్రమాణం చేసి చెప్పాలని, లేదంటే ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరినట్లు సమాచారం. ఈ విధంగా పలువురు గ్రామస్థుల నుంచి డబ్బులు వసూలు చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న ఈ సంఘటన గ్రామ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది.

### ఓటు హక్కు
## వినియోగించుకున్న పీవీ కుటుంబీకులు



భీమదేవరపల్లి,డిసెంబరు11 హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాజీ ప్రధాని పివి స్వగ్రామంవంగరలో ఓటు హక్కు వినియోగించుకున్న పి. వి.కుటుంబీకులు.గురువారం నాడు మొదటి దశ సర్పంచ్ పదవికి గాను జరిగిన పోలింగ్ లో 'భారతరత్న' మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు కుటుంబీకులు వంగరలో ఓటు హ క్కు వినియోగించుకున్నారుపి.వి.సోదరుడు పి.వి.మనోహర్ రావు కుమారుడు భీమదేవరపల్లి మండల మాజీ ఉపాధ్యక్షుడు పి.వి.మదన్ మోహన్ సతీమణి సంధ్యమదన్ వంగర గ్రామ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఓటు హక్కు వచ్చినప్పటి నుండి వంగర గ్రామంలో ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును కొనసాగిస్తున్నట్లు వివరించారు...వంగరలో తాము ఓటు హక్కు కలిగివుండడం పట్ల గర్వంగా వుందని తెలిపారు.గతంలో పి.వి.వంశస్తులకు చెందిన వారందరూ వంగరలో ఓటు హక్కు కలిగి వుండేవారని అనంతరం వివిధ ప్రాంతాలలో స్థిరపడిన సందర్భంగా ఆయా ప్రాంతాలకు ఓటు హక్కు బదిలీ చేసుకున్నారని ఆయన వివరించారు.

# ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు ఘన సత్కారం

**ఓబీసీ రిజర్వేషన్లపై పార్లమెంటులో ప్రైవేట్ బిల్‌కు ప్రశంసలు**

**ఎమ్మెల్సీలు, మాజీ మంత్రుల అభినందనలు**

**బీఆర్ఎస్ నేతల హాజరుతో కార్యక్రమం**




హైదరాబాద్, డిసెంబర్ 13 (తరంగాలు ప్రతినిధి):

అన్ని రంగాలలో వెనుకబడిన ఓబీసీలకు రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటులో బిల్ ప్రవేశపెట్టిన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను ప్రముఖ నేతలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన సామాజిక న్యాయానికి చేసిన ప్రయత్నాన్ని ప్రశంసించారు. ఎమ్మెల్సీలు డాక్టర్ దాసోజు శ్రవణ్, ఎల్. రమణతో పాటు మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు మొక్కను అందజేసి, శాలువాతో సత్కరించారు. అలాగే పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ కండువా కప్పి సన్మానించారు.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ఓబీసీలకు అన్ని రంగాలలో సముచిత న్యాయం జరగాలంటే రిజర్వేషన్ల పెంపు అత్యవసరమని అభిప్రాయపడ్డారు. ఈ దిశగా పార్లమెంటులో ప్రైవేట్ బిల్ ప్రవేశపెట్టడం చారిత్రక ముందడుగని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం కోసం ఇటువంటి ప్రయత్నాలు మరింత బలపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బమ్మెర రామ్మూర్తి సహా పలువురు పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఓబీసీ వర్గాల హక్కుల సాధనకు బీఆర్ఎస్ కట్టుబడి ఉందని నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## అనుమానాస్పద స్థితిలో ప్రొఫెసర్ మృతి



కాజీపేట, : వరంగల్ ఎన్ఐటి (నిట్)లో కంప్యూటర్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకట సుబ్బారెడ్డి శుక్రవారం ధర్మసాగర్ రిజర్వాయర్‌లో అనుమానాస్పద స్థితిలో మరణించాడు.కడప జిల్లా బద్వేలుకు చెందిన వెంకట సుబ్బారెడ్డి నిట్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ధర్మసాగర్ రిజర్వాయర్ లో మరణించిన ఘటనపై పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్య కు పాల్పడ్డాడా లేక ప్రమాదవశాత్తు పడిపోయాడా అన్నది తెలియాల్సి ఉంది.





# స్వదేశానికి విరాట్ కోహ్లీ.. మెస్సిని కలుస్తాడా?

టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ శనివారం ముంబయికి చేరుకున్నాడు. తన సతీమణి, బాలీవుడ్ నటి అనుష్క శర్మతో కలిసి స్వదేశానికి వచ్చాడు. ఇటీవల సఫారీలతో మూడు వన్డేల సిరీస్‌లో ఆడిన అనంతరం విరాట్ లండన్ వెళ్లాడు. కొన్ని రోజుల వ్యవధిలోనే కోహ్లీ ఫ్యామిలీతో కలిసి ముంబయికి చేరుకోవడంతో ఫ్యాన్స్ రకరకాల ఊహగానాలు చేస్తున్నారు. భారత పర్యటనలో ఉన్న అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి ని కలవడానికే విరుష్క దంపతులు స్వదేశానికి వచ్చినట్లు ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. గోట్ టూర్ ఆఫ్ ఇండియా'లో భాగంగా మెస్సి మూడు రోజులు భారత్‌లో పర్యటిస్తాడు. 14న ముంబయిలో మెస్సిని కోహ్లీ దంపతులు కలిసే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఇప్పటికే శనివారం కోల్‌కతా నగరంలో పలు కార్యక్రమాలకు హాజరైన లియోనెల్ మెస్సి హైదరాబాద్ చేరుకున్నాడు. ఇవాళ (శనివారం) రాత్రి గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో నిర్వహించే ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో అర్జెంటీనా స్టార్ బరిలోకి దిగనున్నాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ మ్యాచ్‌లో మెస్సితో కలిసి ఆడతారు. అనంతరం ప్రభుత్వం తరపున మెస్సిని సీఎం రేవంత్ రెడ్డి సన్మానించనున్నారు. ఈ మ్యాచ్‌కు 3 వేల మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. మెస్సి 14న ముంబయిలో, 15న దిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటాడు. సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలవడంతో గోట్ పర్యటన ముగుస్తుంది.



# శుభ్‌మన్ గిల్ రాణించడానికి సమయం ఇవ్వాలి: ఆశిష్ నెహ్రా

ఈ ఏడాది జరిగిన ఆసియా కప్‌తో టీ20ల్లోకి పునరాగమనం చేసిన శుభ్‌మన్ గిల్‌పెద్దగా రాణించడం లేదు. ప్రస్తుతం సఫారీలతో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లోనూ నిరాశ పరుస్తున్నాడు. తొలి మ్యాచ్‌లో నాలుగు పరుగులు చేసిన గిల్.. రెండో టీ20లో డకౌటయ్యాడు. అయితే, శుభ్‌మన్‌కు భారత మాజీ పేసర్, గుజరాత్ టైటాన్స్ కోచ్ ఆశిష్ నెహ్రా మద్దతుగా నిలిచాడు. కొన్ని పేలవ ప్రదర్శనలతో గిల్‌ను అంచనా వేయలేమని, అతను రాణించడానికి ఇంకా సమయం ఇవ్వాలన్నాడు.'ఐపీఎల్ ముంగిట శుభ్‌మన్ గిల్ ఇలాంటి ఫామ్‌లోనే ఉన్నా నేను చింతించను. ఎందుకంటే మనం టీ20 ఫార్మాట్ గురించి మాట్లాడుతున్నాం. దక్షిణాఫ్రికాతో రెండు మ్యాచ్‌లే ఆడాము. టీ20 క్రికెట్ చాలా వేగంగా ఉంటుంది. ఎన్నో మార్పులు జరుగుతుంటాయి. అంతర్జాతీయ క్రికెట్, ఐపీఎల్‌లో రెండు, మూడు మ్యాచ్‌లతో శుభ్‌మన్ గిల్ వంటి ప్లేయర్లను అంచనా వేయడం కష్టం. జట్టులో మార్పులు చేయాలనుకుంటే టీమ్ఇండియాకు చాలా ఆప్షన్లు ఉన్నాయి. అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్‌ను తప్పించి సాయి సుదర్శన్, రుతురాజ్ గైక్వాడ్‌తో ఓపెనింగ్ చేయించండి. వారు వద్దనుకుంటే వాషింగ్టన్ సుందర్, ఇషాన్ కిషన్‌ను ఆడించండి. గణాంకాలు బాగా లేవని ఆటగాళ్లను మార్చడం గురించి చర్చిస్తే ఇలా ఎన్నో ఆప్షన్లు ఉంటాయి. కానీ, ఇలా చేసుకుంటూ వెళ్తే రానురాను పరిస్థితి ఇబ్బందికరంగా మారుతుంది' అని ఆశిష్ నెహ్రా వివరించాడు. భారత్, సౌతాఫ్రికాల మధ్య ఐదు టీ20ల సిరీస్ విషయానికొస్తే.. తొలి మ్యాచ్‌లో భారత్, రెండో టీ20లో సఫారీలు నెగ్గారు. ఆదివారం (డిసెంబరు 14) మూడో మ్యాచ్ ధర్మశాలలో జరగనుంది.





తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ స్టన్నింగ్ బ్యాక్ లెస్ ఫోజ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. మిర్రర్‌లో ఎంతో అందంగా ఒద్దికగా కుదిరింది ఈ లుక్.--%నేను కష్టపడి పనిచేస్తాను.. ఆడిషన్ చేస్తాను.. ఆపై నన్ను ఒక పాత్ర వరిస్తుంది. నాకు ఎప్పుడూ ఆ నమ్మకం ఉండేది%--% అని తెలిపింది రకుల్ ప్రీత్ సింగ్. కానీ కాస్టింగ్ ఏజెంట్లకు 100సార్లు కాల్ చేయాల్సి వచ్చేదని కూడా వెల్లడించింప్రారంభ

## పెళ్లి తర్వాత మరింత స్పెషల్‌గా రకుల్

దశలో ముంబైకి వచ్చాక ఏమీ తెలియని అమాయకురాలిని. ఇప్పటికీ నేను కొంచెం అలానే ఉన్నానని అనుకుంటాను. పరిశ్రమ గురించి, ఇక్కడ అవకాశాల గురించి అస్సలు ఏమీ తెలీదు. ఎలా ఉండాలో మార్గనిర్దేశనం చేసేవారు కూడా లేరు. నేను చాలా సింపుల్ గా ఆలోచించేదానిని... కానీ తద్వారా ఏదీ జరగదు అని తెలుసుకున్నానని రకుల్ అందిఒక కొత్త వ్యక్తిగా నా అతిపెద్ద బలం నా పట్టుదల. నేను కాస్టింగ్ డైరెక్టర్లకు పదే పదే కాల్ చేసేదానిని.. . నా కాల్ డిస్ కనెక్ట్ అయ్యేవరకూ చేస్తూనే ఉండేదానిని..



## 40ల్లో కూడా 20లా.. పట్టుచీరలో


# కట్టిపడేస్తున్న అనసూయ!

%ఇక నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ గ్లామర్ ఫోటోలతోనే కాదు సాంప్రదాయంగా కూడా కనిపించి అలరించే అనసూయ తాజాగా మరోసారి అభిమానుల దృష్టిని ఆకట్టుకుంది.% బుల్లితెర ఇండస్ట్రీలో గ్లామర్ క్వీన్ గా పేరు సొంతం చేసుకున్న అనసూయ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తన అద్భుతమైన వాక్చాతుర్యంతో.. తన అందంతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. న్యూస్ రీడర్ గా తన కెరీర్ ను ఆరంభించిన ఈమె.. చదువుకునే రోజుల్లోనే ఎన్టీఆర్ హీరోగా నటించిన నాగ సినిమాలో లా స్టూడెంట్ గా సునీల్ వెనకాల ఒక చిన్న పాత్రలో కనిపించింది. అయితే ఇవేవీ కూడా ఆమెకు గుర్తింపును అందించలేదు. కానీ ఎప్పుడైతే ప్రముఖ ఎంటర్టైన్మెంట్ షో జబర్దస్త్ లోకి యాంకర్ గా అడుగుపెట్టిందో ఒక్కసారిగా భారీ పాపులారిటీ అందుకుందిదాదాపు 9 సంవత్సరాల పాటు తన యాంకరింగ్ తో షోకి ఊహించని టిఆర్పి రేటింగ్ ని కూడా అందించింది అనడంలో సందేహం లేదు. అంతేకాదు బుల్లితెరకు యాంకరింగ్ లో గ్లామర్ అనే సరికొత్త హంగులను తీర్చిదిద్దింది కూడా అనసూయ అని చెప్పవచ్చు. అలా అందరి దృష్టిని ఆకట్టుకొని అందరిలో అటెన్షన్ క్రియేట్ చేసిన ఈమె ఒక్క యాంకరింగ్ లోనే కాదు నటనలో కూడా సత్తా చాటింది. సుకుమార్ - రామ్ చరణ్ కాంబినేషన్లో వచ్చిన రంగస్థలం సినిమాలో రంగమ్మత్త పాత్రతో నటిగా భారీ పాపులారిటీ అందుకున్న అనసూయ.. ఆ తర్వాత పుష్ప సినిమాలో దాక్షాయని పాత్ర పోషించి విలన్ గా అదరగొట్టేసింది. అంతేకాదు రజాకార్ వంటి చిత్రాలతో నటనలో విశ్వరూపం చూపించిన ఈమె.. లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో కూడా అబ్బురపరిచిందిఅలా నటన రంగంలో కూడా సత్తా చాటిన అనసూయ ప్రస్తుతం పలు డాన్స్ షోలలో జడ్జిగా కూడా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఇక నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ గ్లామర్ ఫోటోలతోనే కాదు సాంప్రదాయంగా కూడా కనిపించి అలరించే అనసూయ తాజాగా మరోసారి అభిమానుల దృష్టిని ఆకట్టుకుంది. రెడ్ కలర్ పట్టుచీరలో కనిపించి సాంప్రదాయానికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది అని చెప్పవచ్చు. ఇంస్టాగ్రామ్ వేదికగా అనసూయ షేర్ చేసిన ఫోటోలలో రెడ్ కలర్ పట్టుచీర కట్టుకున్న ఈమె.. దీనికి కాంబినేషన్లో గోల్డెన్ కలర్ బ్లౌజ్ ధరించింది. చంద్రాకారపు చెవి దిద్దులు ధరించి, అందమైన హెయిర్ స్టైల్ తో తన 0 సంవత్సరాలు అమ్మాయిలా తన అందంతో మెస్మరైజ్ చేస్తోంది అనసూయ. ఇక ప్రస్తుతం అనసూయకు అనసూయ వ్యక్తిగత జీవిత విషయానికి వస్తే భరద్వాజ్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈమె.. ఇప్పటికీ ఎప్పటికీ ఉంటుందని వెల్లడించిన విషయం తెలిసిందే. ఫ్యామిలీతో కలిసి వెకేషన్ ఎంజాయ్ చేస్తూ అందుకు సంబంధించిన ఫోటోలను, వీడియోలను అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది అనసూయ

# వెండితెర మీద రాజమౌళి ముద్ర రుచి చూశారా..?



దర్శక ధీరుడు రాజమౌళి ఏ సినిమా చేసినా దానికో భారీ సెటప్ ఎరేంజ్ చేస్తాడు. ముఖ్యంగా బాహుబలి తర్వాత ఆయన చేసే ప్రతి సినిమా విషయంలో ఎక్స్ పెక్టేషన్స్ నెక్స్ట్ లెవెల్ లో ఉంటున్నాయి. ఆఫ్టర్ బాహుబలి %===% తో ఏకంగా ఆస్కార్ ని టచ్ చేశాడు జక్కన్న. ఇక నెక్స్ట్ రాబోతున్న వారణాసి సినిమాతో చాలా పెద్ద ప్లానింగ్ తోనే వస్తున్నాడని అనిపిస్తుంది. రాజమౌళి మహేష్ కాంబినేషన్ సినిమా ఎలా ఉండాలని ఫ్యాన్స్ అనుకుంటారో ఆ అంచనాలను మించి ఈ సినిమా ఉండేలా ప్లాన్ చేస్తున్నాడు జక్కన్న.రాజమౌళి. సినిమా ఎలా ప్రమోట్ చేయాలి..వారణాసి గ్లింప్స్ తోనే సినిమాపై ఒక హ్యూజ్ బజ్ పెంచేశాడు రాజమౌళి. సినిమా తీయడమే కాదు దాన్ని ఎలా ప్రమోట్ చేయాలి అన్న దానిలో పి.హెచ్ డి చేశాడు రాజమౌళి అందుకే వారణాసి గ్లింప్స్ ని సినిమాల రిలీజ్ టైం లో ఫీస్ట్ గా అందిస్తున్నాడు. లేటెస్ట్ గా రిలీజైన బాలకృష్ణ అఖండ 2 థియేటర్ లో వారణాసి గ్లింప్స్ సర్ ప్రైజ్ చేసింది. వారణాసి గ్లింప్స్ ని వెండితెర మీద చూసిన ఆడియన్స్ అదరహో అనేస్తున్నారురాజమౌళి ఫ్రేమ్ అంటే డీటైలింగ్ లో నెక్స్ట్ లెవెల్ అనేలా ఉంటుంది. అలా వారణాసి గ్లింప్స్ లో ప్రతి ఫ్రేం ని 70 %వీవీ% స్క్రీన్ మీద ఆడియన్స్ బాగా ఎంజాయ్ చేస్తున్నారు. అంతేకాదు ఆ విజువల్ క్వాలిటీ.. మ్యూజిక్.. టేకింగ్.. ముఖ్యంగా మహేష్ బాబు లుక్స్ అన్నీ కూడా జస్ట్ టీజర్ తోనే పూనకాలు తెప్పించేస్తున్నాయి. ఈ సినిమాలో మహేష్ తో ఒకటి రెండు కాదు ఐదు డిఫరెంట్ రోల్స్ చేయిస్తున్నాడని టాక్.అఖండ 2లో మహేష్ వారణాసి గ్లింప్స్..అదే నిజమైతే మాత్రం రాజమౌళి సినిమాలో సూపర్ స్టార్ మహేష్ విశ్వరూపంగా ఇంతకుముందు ఉన్న సినిమాల రికార్డులన్నీ కూడా చెరిపేయడం పక్కా అని చెప్పొచ్చు. అఖండ 2లో మహేష్ వారణాసి గ్లింప్స్ ఆడియన్స్ ని థ్రిల్ చేస్తుంది. అంతేకాదు సినిమాను ఐమాక్స్ స్క్రీన్ పై చూసిన ఆడియన్స్ కి ఈ టీజర్ ఫుల్ స్క్రీన్ ట్రీట్ ఇవ్వడం మరింత స్పెషల్ గా మారింది. సో తప్పకుండా రాజమౌళి వారణాసి రిలీజ్ లోపు ఏ భారీ సినిమా రిలీజైన దాన్ని తన సినిమా ప్రమోషన్స్ కి వాడుకుంటాడని చెప్పడంలో సందేహం లేదువారణాసి సినిమా లో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుండగా కుంభ రోల్ లో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నాడు. ఈ సినిమాను హాలీవుడ్ మూవీస్ కి ధీటుగా తెరకెక్కించే ప్లానింగ్ లో ఉన్న జక్కన్న 2027 సమ్మర్ కి రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారట. వారణాసి నుంచి సంచారి సాంగ్ తో కీరవాణి మరోసారి అదరగొట్టగా కుంభ నేపథ్యంతో వచ్చే ప్రళయం సాంగ్ కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది.



## చిత్ర నిర్మాతలపై మరోసారి మండిపడ్డ రాధిక.. మానవత్వం లేదంటూ!

వైద్య నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ప్రముఖ హీరోయిన్ రాధిక ఆప్టే.. తొలిసారి మరాఠీ చిత్రాల ద్వారా తన కెరీర్ ను ప్రారంభించింది. ఆ తర్వాత హిందీలో సినిమాలు చేయడం ప్రారంభించిన ఈమె.. రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన రక్త చరిత్ర అనే సినిమా ద్వారా తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈ చిన్నది.. రక్త చరిత్ర 2, లయన్, లెజెండ్, కబాలి వంటి చిత్రాలలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. చేసింది తక్కువ సినిమాలే అయినా తన నటనతో మెప్పించిన ఈమె.. నిర్మొహమాటంగా తాను చెప్పాలనుకున్న విషయాన్ని నిర్భయంగా సోషల్ మీడియా ద్వారా బయటపెడుతూ వార్తల్లో నిలుస్తోందిముఖ్యంగా సినిమా షూటింగ్ సమయాలలో తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి చిత్ర నిర్మాతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కామెంట్లు చేసిన ఈమె.. ఇప్పుడు మరొకసారి నిర్మాతలపై మండిపడుతూ చేసిన కామెంట్లు వైరల్ అవుతున్నాయి. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.విషయంలోకి వెళ్తే.. గత ఏడాది రాధిక ఆప్టే ప్రెగ్నెంట్ అన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే తాను ఒక హిందీ సినిమా షూటింగ్లో పాల్గొన్నప్పుడు తాను ప్రెగ్నెంట్ అని తెలిసినప్పటికీ ఆ చిత్ర నిర్మాత ఏమాత్రం మానవత్వం చూపలేదని ఆవేదన వ్యక్తం చేసింది. రాధిక మాట్లాడుతూ..” నేను అప్పుడు మూడో నెల గర్భంతో ఉన్నాను. గర్భం కారణంగా శరీరంలో ఎన్నో మార్పులు వచ్చాయి. అయితే నేను గర్భవతిని అని తెలిసి కూడా.. ఆ నిర్మాత బిగుతైన దుస్తులు ధరించమని బలవంత పెట్టాడు. అసౌకర్యంగా ఫీల్ అయ్యాను. వాటి వల్ల నొప్పితో బాధపడుతూ.. డాక్టర్ని కలవాలని చెప్పినా వెళ్ళనివ్వలేదు. నొప్పితో బాధపడుతున్న కూడా మానవత్వం లేకుండా రాక్షసుడిలా ప్రవర్తించాడవాస్తవానికి నేనెప్పుడూ కూడా ప్రత్యేకంగా సౌకర్యాలు కోరుకోలేదు. కెరియర్ , ప్రొఫెషనల్ నిబద్ధతలు ఏంటోకు తెలుసు. అయితే మనిషిగా కొంత సానుభూతి, దయ, జాలి చూపించడం అనేది తప్పు కాదు. అలాంటి ఆనంద పెట్టారు” అంటూ కామెంట్లు చేసింది రాధిక. అప్పట్లో ఈ క ఇక అదే ఏడాది డిసెంబర్లో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది రాధికఅలాంటి ఈమె ఇప్పుడు మరొకసారి చిత్ర నిర్మాతలపై మండిపడుతూ సినిమాలలో హింస ఎక్కువవుతుంది. ఇలా హింసను ప్రేరేపించే వ్యక్తులు ఉన్న ఇలాంటి సమాజంలో నా కూతుర్ని పెంచాలంటేనే భయంగా ఉంది అంటూ చెప్పి మరొకసారి వార్తల్లో నిలిచింది.



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at ,HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com